# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

04 డిసెంబర్,2024 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in




పురపాలక ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా

# విజయోత్సవ ర్యాలీ

◆ ర్యాలీ నిర్వహిస్తున్న పురపాలక సంఘం సభ్యులు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 03** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం ప్రజా విజయోత్సవాలలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చిట్టిపోల విజయలక్ష్మి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ అండ్ వెంకటేశ్వర్లు నాయక్ హాజరై స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి పురపాలక కేంద్రం వరకు వివిధ శాఖల అధికారులు, ఆర్పీలు,పారిశుద్ధ కార్మికులు కలిసి విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, ఎంఈఓ ప్రభాకర్, ప్రజా వైద్యాధికారి శ్రీవాణి, ఏమో శైలజ, సీనియర్ అసిస్టెంట్లు ఆదిత్య ,రవి, శానిటెన్షన్ ఇన్స్పెక్టర్ ఎస్డి ఖయ్యూం, తదితరులు ఉన్నారు.

# మెనూ పాటించకపోతే చర్యలు

**మోత్కూరు, –నవభూమి:** వసతిగృహాలు, పాఠశాలల్లో మెనూ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నారెడ్డి అన్నారు. మోత్కూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర హాస్టళ్లను సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నశివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులను, వంట గదిని, వండిన ఆహార పదార్థాలను ఆమె పరిశీలించారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని వారెన్లను ఆదేశించారు. హాస్టల్ గదులను, వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డెన్లు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భోజనం ఎలా ఉం టుందని, మెనూ ప్రకారం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ జిల్లా అధికారి బి.యాదయ్య, మోత్కూరు ఎస్ఐ డి.నాగరాజు, హాస్టల్ వార్డెన్ రాజాలుభాయి ఆమె వెంట ఉన్నారు.నాణ్యమైన భోజనాన్ని అందించాలి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నారెడ్డి అన్నారు. వలిగొండ, మోటకొండూరు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. వలిగొండ మండ ల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మధ్యాహ్న భోజనం, లోతుకుంట గ్రామంలోని కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేజీబీవీలో నాణ్యమైన కూరగాయలు సరిగ్గాలేవని, కూరగాయలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా మోటకొండూరులోని మహాత్మా జ్యోతిబాపూలే బాలిక ల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు, బి య్యం, పప్పు,కూరగాయల నిల్వ గదిని పరిశీలించారు. ఆమెవెంట డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, డీఈవో సత్యనారాయణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్‌రెడ్డి, ఎంఈవోలు భాస్కర్, రఘురామ్‌రెడ్డి, ఎస్‌వో దుర్గ, ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు ఉన్నారు.



మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపన

# జయప్రదం చేయాలి

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన:కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 03** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం డిసెంబర్ 6న ముక్తాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ,మాజీ జెడ్పిటిసి కొంగర భాస్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల నేపథ్యంలో పోచంపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, విగ్రహ ప్రతిష్టాపన కన్వీనర్ కొండమడుగు రాజు, కమిటీ చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము లక్ష్మణ్ ,కుక్క కుమార్, యాకరి రేణుక నర్సింగరావు, మీసాల గణేష్, దేవి గారి ధనంజయ ,పాముకుంట్ల బసవయ్య ,పెద్దల శీను, కరగండ్ల కుమార్, కుక్క స్వామి, చెరుకు వెంకటేష్, కొండమడుగు స్వామి, మల్లేష్ లింగస్వామి, శ్రీకాంత్ ,బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

దేశ ప్రజల సంక్షేమం కాకుండా అదాని, అంబానీల

# సంక్షేమంకై పాటుపడుతున్న మోడి



## గరిడేపల్లి మండలంలో 3న ఘనంగా దివ్యాంగుల దినోత్సవం





**గరిడేపల్లి నవభూమి** మండలవిద్యాధికారి చత్రు నాయక్ ఆధ్వర్యంలో భవిత కేంద్రం నందు దివ్యాంగులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఆటల్లోగెలుపు పొందిన దివ్యాంగుల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. దివ్యాంగ విద్యార్థులందరిని కూడా మిగతా విద్యార్థుల తో సమానంగా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుడైన గుర్రం నరేష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి అవంతిక, స్పెషల్ ఎడ్యుకేటర్ ఉపాధ్యాయుడు. సురేష్ రెడ్డి, మణి, సి.ఆర్. పి ఆర్.రామకృష్ణదివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్ల శ్రీనివాసరావు తాంత్రితో ఇరుముడి శబరిమలైకి బయలుదేరిన అయ్యప్పలు





**పెన్‌పహాడ్ డిసెంబర్ 3 :(నవభూమి)** మండల పరిధిలోని లింగాల గ్రామ 18వ మహాపడి నిమ్మల వెంకన్న గురుస్వామి ఇరుముడి 12వ పడి గురుస్వామి చెరుకుపల్లి నాగేశ్వరరావు గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజు అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు పల్ల శ్రీనివాసరావు తాంత్రి ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినారు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలతో అయ్యప్పలు క్షేమంగా శబరిమల యాత్ర కొనసాగాలని గురుస్వామి మాలాధారణ స్వాములను ఇరుముడి సాములను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ధనియాకుల వెంకటేశ్వర్లు, పాలకూరి రవి, కొలీపాక వంశీకృష్ణ , కత్తి ఉపేందర్ , మామిడి సైదులు , మాతంగి అరవిందు , తెలంగాణ వికాసంతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, స్వాములు సలిగంటి నాగయ్య గురు స్వామి, అనంత సైదులు, రేగంటి నాగరాజు, నకిరేకంటి మధు, చిలక రాజు కృష్ణ, దిగుంట్ల సుబ్బు, పగిడి వంశీ,చలిగంటి మనోజ్,కుంభం శ్రీనివాస్,హనుమంత గోపి, పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సర్వే పెండింగ్ బిల్లులు

# వెంటనే చెల్లించాలి:సిఐటియు

**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి పిఎస్ డాక్టర్ గారికి సిఐటియు జిల్లా నాయకులు యస్. కె యాకూబ్ గారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల వివిధ సర్వేల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 2023లో 21 లో మూడుసార్లు సర్వే చేసిన ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రోగ్రాం అమౌంట్ కూడా రెండుసార్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో 2024లో రెండు పేమెంట్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో బిల్లు కూడా ఒక బిల్లు పెండింగ్లో ఉందని టీవీ సర్వే చేసిన బిల్లులు కూడా ఆరు నెలల పాటు కంటిన్యూగా ఆశ వర్కర్లు సర్వే చేస్తే వాటి బిల్లు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు బిల్ పేపర్స్ జిరాక్సు కూడా వీరికి ఇచ్చే వీరికి ఇచ్చే 99 వందలు జీవితంలోనే జిరాక్సులు తీయవలసి వస్తుందని టీఏడీఏలు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని నెలకు రెండుసార్లు పిహెచ్ మీటింగులకు వస్తే చార్జీలు కూడా ఇంతవరకు చెల్లించలేదని యాకూబ్ అన్నారు ఓ పక్క ప్రభుత్వ సర్కిల్ జారీ చేసి బిల్లులు మొత్తం శాంక్షన్ అయినట్టుగా చెప్తుంటే అధికారులు ఎందుకు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి ప్రభుత్వం




ఎన్నికల ముందు కనీస వేతనం 26000 ఇస్తానని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఈ కార్యక్రమంలో ఉమా లక్ష్మి కోటేశ్వరమ్మ అంజమ్మ ధనలక్ష్మి జయమ్మ సుధా భద్రమ్మ పాల్గొన్నారు

## దేశ ప్రజల సంక్షేమం కాకుండా అదాని, అంబానీల

# సంక్షేమంకై పాటుపడుతున్న మోడి

- ప్రజాసమస్యలుపరిష్కరించకుండా విజయోత్సవాలు
- అమలు కాని ఆరు గ్యారంటీలు
- స్పష్టతలేని రైతుభరోసా, రుణమాఫీ
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని










**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 3:–** కేంద్రంలోని మోడి సర్కార్ దేశ ప్రజల సంక్షేమం కోసం కాకుండా అదానీ, అంబాని సంక్షేమం కోసం మాత్రమే పని చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని బృందావన్ ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదానీ, అంబాని దేశ ప్రజల సంపదను దోచి పెడ్తున్నారని ఆరోపించారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలకు అదాని గ్రూప్ భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైందని అన్నారు. అదాని వ్యవహారం దేశానికి అప్రతిష్టగా మారిందన్నారు. అదాని అవినీతి, అక్రమాలపై పార్లమెంటు విపక్ష సభ్యులు నిలదేస్తున్న దీనిపై ఇప్పటీకి ప్రధాని మోడి నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా విజయోత్సవాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ స్పష్టతలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ పథకాన్ని సరిగా అమలు చేయడం లేదన్నారు. హైడ్రా, మూసీ వంటి వాటిని తీసుకొచ్చి ప్రజల సమస్యలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. హైడ్రాను తీసుకొచ్చి అక్రమంగా పేదల ఇండ్లను కూల్చడం సరైందికాదని, మూసీ నది ప్రక్షాళన చేయాల్సిందే కాని 15వేల పేదల ఇండ్లను కూలగొట్టకూడదన్నారు. ముందే పేదలకు ఇండ్లనునిర్మించి ఆ తరువాత మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో 8వేల ఎకరాలను గుంజుకుంటున్నారని, కలెక్టర్‌ను నిలదీసిన ప్రజల ఇండ్లపై అర్ధరాతి ఇండ్ల మీద పడి మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాటల్లోనే ప్రజాస్వామ్యం ఉందని, చేతల్లో నిర్భందస్వామ్యం ప్రయోగిస్తున్నారని అన్నారు. లగచర్లలో తొండలు గుడ్లు పెట్టనవి సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరైందికాదని, అక్కడ అన్ని పంటలు పండే భూములు ఉన్నాయని, పంటలు పండని భూములను ప్రభుత్వం తీసుకోవాలని 2013 చట్టం చెప్తుందన్నారు. సీపీఎం పోరాటంతోనే ఫార్మాసిటీ రద్దయిందని, భవిష్యత్తులో హామీల అమలు కోసం ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఇలాంటి పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్,సయ్యద్ హాషం, కందాల ప్రమీల, పి.ప్రభావతి, పి.నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, రవినాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ వర్మ, రవి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక





**పెన్‌పహాడ్ డిసెంబర్3( నవభూమి)** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల శ్రీకాంత్ వర్మ. వీరబోయిన రవి యాదవ్. లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవంబర్ 29 30 జనవరి 1 న. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ మూడవ మహాసభలు నందు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడవసారి ధనియాకుల శ్రీకాంత్ వర్మ. రెండోసారి వీరబోయిన రవి యాదవ్ లు ఎన్నికైనారు. సిపిఎం బలోపేతం కొరకు నిర్విరామంగా కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## మాల సంఘ మండల అధ్యక్షుడి తొలగింపు : జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్


ADDANKI DAYAKAR
M.Com., MCA, LL.B, (Ph.D)
Founder & President

Regd.No. 1482/06

POKABATHINI RAJESH
B.Sc., PG
Dist. President, Suryapet.
Cell 9985266654, 9573828676

TELANGANA MALAMAHANADU
43RT, S.R.Nagar, Hyderbad - 18.
Email : t.malamahanadu@gmail.com

Ref
Date 03-12-2024

Rajesh
cell- 9985268654

AN MALA'S SOCIO-ECONOMIC AND CULTURAL DEVELOPMENT SOCIETY

**గరిడేపల్లి నవభూమి:** మాల సంఘ గరిడేపల్లి మండల అధ్యక్షుడు గుంటి వెంకటేశ్వర్లు ను తొలగించినట్లు జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్ తెలిపారు.జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ మాల మహానాడు సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న గుంటి వెంకటేశర్లు తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## ప్రజాపాలన.. ప్రగతి బాటన

**యాదాద్రి -నవభూమి:** తెలంగాణ సాధనే లక్ష్యంగా ఏర్పడిన బీఆర్ఎస్ రెండు పర్యాయాలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుంది. స్వరాష్ట్రంలో మూడోసారి హాట్రిక్ కొట్టాలని ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డింది. 2023 డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా అవతరించింది. జిల్లాలోని రెండు ని యోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపొందా రు. భువనగిరి నుంచి 40 ఏళ్ల తరువాత కాంగ్రెస్ అభ్యర్థి కుం భం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఆలేరు సైతం హస్తగతమైంది. ప్రజాపాలన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుండగా, హామీల మేరకు అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షల వరకు పెంపు.

### ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనుబంధ పెండింగ్ బిల్లులు

# రూ.40వేలకోట్లు చెల్లించాలి

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ తరగతులు ప్రారంభించాలి
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్
- కేజీబీవీలో కనీస వేతనం అమలు చేయాలి
- గురుకుల పాఠశాలలో కాలనిర్ణయ పట్టిక అమలు చేయాలి
- మోడల్ స్కూల్ టీచర్లకు 010 ద్వారా జీతాలు ఇవ్వాలి




**మిర్యాలగూడ -నవభూమి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అనుబంధ బిల్లులు సుమారు 40,000కోట్ల రూపాయల మేర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బృందావన్ గార్డెన్స్ లో 21వ సిపిఎం జిల్లా మహాసభలో నర్సిరెడ్డి హాజరైన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, మెడికల్ రియింబర్స్మెంట్, సరెండర్ లీవ్స్, రిటైర్డ్ బెనిఫిట్స్ ఈ-కబేర్ కింద 4 వేల కోట్ల రూపాయల వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటన్నింటినీ విడుదల చేయాలని ఆయన కోరారు. మోడల్ స్కూల్ టీచర్ జీతాలను 010 ద్వారా అందించాలన్నారు. కేజీబీవీ లో పనిచేస్తున్న వారికి మినిమం బేసిక్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో కాల నిర్ణయ పట్టిక అమలు చేయాలనన్నారు. విద్యా కమిషన్ జీవోలో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ ఇంగ్లీష్ మీడియం తరగతులను ప్రారంభించాలనీ విద్యా కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డిఇఓ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పిఈటి పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

## ఎకరానికి రూ.3కోట్లు ఇవ్వాలి



**భువనగిరి -నవభూమి:** గౌరెల్లి-భద్రాచలం జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదు లు భూమి ఇవ్వాలని, లేకుంటే ఎకరానికి రూ.3కోట్ల నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని సీపీఎం అనుబంధ సంఘాలైన రైతు సంఘం, వ్య.కా. సం. జిల్లా ప్రధాన కార్యదర్శులు మాటూరి బాలరాజు, కొండమడుగు నర్సింహ డిమాండ్‌చేశారు. కలెక్టరేట్ వద్ద సోమవారం గౌరెల్లి-భద్రాచ లం జాతీయరహదారిలో భూములు కోల్పోతున్న భూదాన్‌పోచంపల్లి, వలిగొండ మండలాలతోపాటు భువనగిరి పట్టణ నిర్వాసితులతో చేపట్టి న ధర్నాలో వారు మాట్లాడారు. అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పంట పొలాలు సేకరించి రైతుల నోట్లో మట్టి కొడుతోందన్నారు. భూదాన్‌పోచంపల్లి, వలిగొండ మండలాల్లో సుమారు 20 గ్రామాల్లో 500 ఎకరాల కు పైగా భూములు కోల్పోవాల్సి వస్తోందన్నారు. ప్రైవేట్ మార్కెట్‌లో రూ.2కోట్ల నుంచి రూ.3కోట్లు పలుకుతున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వ కేవలం రూ.7.5లక్షలు రైతులకు చెల్లించడం దారుణమన్నారు. ఈ ప్రాం తంలో భూములకు ప్రైవేట్ ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం మొండితనంతో ముందుకెళ్తే రోడ్డు పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అదే సమయంలో ఈ రహదారి మీదుగా వచ్చిన ఎమ్మె ల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు అంజిరె డ్డి, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, నిర్వాసితులు అందెల హరీ ష్, గూడూరు బుచ్చిరెడ్డి, మల్గ రవీందర్, భీమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, మా మిళ్ల యాదయ్య, కిష్టయ్య, గాదగోని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా అభివృద్ధికి మార్గం సుగమం



**భువనగిరి -నవభూమి:** కేంద్ర ప్రభుత్వ 'స్వదేశీదర్శన్' పథకానికి ఎంపికైన భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది. ప్రతిపాదిత రోప్‌వే పనులకోసం 27 మంది రైతులనుం చి ఎకరం 13గుంటల భూమి సేకరణ పూర్తయింది. ఇందుకు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారంగా రూ.67లక్షలను చెల్లించనుంది. ఈమేరకు భూ నిర్వాసితులు రెండు మూడు రోజుల్లో పర్యాటకశాఖకు భూమిని రిజిస్ట్రేషన్ చేయనున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే రూ.100 కోట్లతో ప్రతిపాదిత అభివృద్ధి పనులను చేపడతారు. ప్రస్తుతం సేకరించిన ఎకరం 13 గుంటల స్థలంలో రోప్‌వే బేస్ క్యాంపు నుంచి ఖిల్లా వరకు తీగల మార్గంకోసం పిల్లర్లను నిర్మిస్తారు. పిల్లర్ల వెంట ఇరువైపులా రోడ్డు నిర్మిస్తారు. కాగా రోప్‌వే బేస్ క్యాంపుకోసం బైపాసరోడ్డు వెంట 2013లోనే రెండు ఎకరాల 38గుంటల ప్రైవేట్ స్థలాన్ని సేకరించి అప్పట్లోనే నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం కూడా చెల్లించింది. దీంతో అప్పటినుంచి వాయిదా పడుతున్న రోప్‌వే, తదితర అభివృద్ధి పనులకు 'స్వదేశీదర్శన్' పథకం ద్వారా ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ ఎల్‌అండ్‌టీ రూపొందించిన డీపీఆర్ ఆధారంగా పర్యాటకశాఖ టెండర్లను ఖరారు చేయనుంది. అభివృద్ధి పనుల్లో ప్రధాన అంకంగా పేర్కొనే భూ సేకరణ పూర్తికావడంతో స్థానికుల్లో ఖిల్లా అభివృద్ధి పనులపై అశలు, అంచనాలు చిగురుస్తున్నాయి. ఈ మేరకు అధికారులు శ్రద్ధ చూపుతూ అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

# ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు

**భువనగిరి -నవభూమి:** ప్రజలందరికీ ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నర్సింగ్, పారామెడికల్ కళాశాలను, జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌జెండర్ మైత్రి క్లినిక్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా జరిగిన సమావేశంలో ఇరువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు విశ్వాసం పెంచుతూ, నాణ్యమైన వైద్య సేవలందించే లక్ష్యంతో తొలి ఏడాదిలో ఆరోగ్య శాఖలో 7,774 పోస్టులను భర్తీ చేసినట్లు రాష్ట్రవ్యాప్తంగా 28 పారా మెడికల్, 16 నర్సింగ్ కళాశాలలు, 32 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను ఏకకాలంలో సీఎం వర్చువ ల్ విధానంలో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలెవ్వ రూ అప్పులపాలు కావద్దనే సంకల్పంతో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచినట్లు తెలిపారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రగ్గుల పంపిణీ

## విద్యార్థులకు రగ్గులు అందిస్తున్న ఎమ్మార్వో మహేందర్ రెడ్డి, దాత మహమ్మద్ అబీద్ అలీ







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 03** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అబీద్ అలీ 75 మంది విద్యార్థులకు 25 వేల రూపాయల రగ్గులను అందించగా. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో మహేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు దాతతో కలిసి రగ్గులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బాలుర, బాలిక వసతి గృహాలలో విద్యార్థులకు చలికాలం దృష్ట రగ్గులను అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. కాగా త్వరలోనే హైస్కూల్ లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కూడా అలీ గ ముందుకు రావడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్రై వెంకట్ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఏలే చంద్రకళ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ ప్రభాకర్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 03** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్ హాజరయ్యారు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించరు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగుల ఎవరు అధైర్య పడద్దని వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సేవలందించడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత సెంటర్ల ద్వారా ప్రతినిత్యం వారికి ఫిజియోథెరపీ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక ఉత్సవాల్లో దివ్యాంగుల ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో బాలుర ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, ఐ ఆర్ పి సుధామని, ఉపాధ్యాయుల శ్రీనివాస్ ,కృష్ణ, అశోక్ రెడ్డి ,తదితరులున్నారు.



# విద్యార్థులకు నాణ్యతమైన బోధన అందించాలి



**గరిడేపల్లి నవభూమి:** ప్రాథమిక పాఠశాల ఎం పి ఎస్ ఎస్ తంబాయి గడ్డ ను మండల విద్యాధికారి శ్రీ పానుగోతు ఛ త్రు నాయక్ గారు సందర్శించినైనది!ఎఫ్ ఎల్ ఎన్ భాగంగా విద్యార్థులకు నాణ్యత మైన బోధన అందించాలని సూచించినది,రాగి జావను పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించటం జరిగింది. ఉపాధ్యాయుల చరవాణి లు ను ఎఫ్ ఆర్ ఎస్ అయిన వెంటనే ప్రధానోపాధ్యాయులకు ఇవ్వగలరని సూచించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జానిమియా, నవ్య మరియు సీ ఎర్పి రామకృష్ణలు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా హ్యాండ్లూమ్ వాక్‌ను విజయవంతం చేయాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 03** ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 5న భూదాన్ పోచంపల్లి లో నిర్వహిస్తున్న హ్యాండ్లూమ్ వాటిని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ కోరారు. మంగళ వారం పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ముగిసిన నేపథ్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సందర్భంగా డిసెంబర్ 5 గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా చేనేత, జౌళి శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద నుండి ఆచార్యకొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహం వరకు హ్యాండ్లూమ్ వాక్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం డై హౌస్ లో చేనేత కార్మికులకు ప్రభుత్వంఅమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరవుతున్న ఆయన అన్నారు. ఈ నేపథ్యం లో చేనేత కార్మికులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బధిర విద్యార్థులకు వినికిడి యంత్రాల పంపిణీ చేసిన ఎంఇఓ బాలు

**మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 3:-** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో విద్యార్థులకు బహుమతులు బిస్కెట్స్ అందజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రం పంపిణీ చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు ప్రతి సోమవారం ఉచితంగా చేస్తారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ప్రభుత్వం కల్పిస్తుంది కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. దివ్యాంగులకు అందరితో సమానంగా చూడాలని వాళ్ళని ప్రోత్సహించాలని ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ కలదన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు ప్రత్యేక ఉపాధ్యాయులు జ్యోతి, బ్రహ్మచారి ఉన్నారు



# వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

## చైర్మన్ భార్గవ్





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 3:-** వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులు అనేక రంగాల్లో రాణిస్తున్నారని ప్రభుత్వం కూడా చేయుతన్నిస్తున్నదని ఆయన అన్నారు. వికలాంగులను చిన్నచూపు చూడవద్దని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. సమావేశంలో మున్సిపల్ డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, జూనియర్ అకౌంటెంట్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, వికలాంగుల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదులు పాల్గొన్నారు.

# అదానీ అవినీతి, అక్రమాలపై పార్లమెంటులో సభ్యులు గగ్గోలు పెడుతున్నా నోరువిప్పని మోడీ

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి



**మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 3:-** అదానీ అవినీతి అక్రమాలపై పార్లమెంటులో విపక్ష సభ్యులు గగ్గోలు పెడుతున్నా ప్రధాన మంత్రి మోడీ నోరు విప్పడం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆరోపించారు. మంగళ వారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అదానీ అవినీతికి పాల్పడిన విషయం తేలి అమెరికాలో కేసు నమోదు కాగా దేశ పార్లమెంట్ లో అదానీ అవినీతిపై చర్చ జరగాలని విపక్షాలు కోరుకుంటున్న మోడీ మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అర్థమయ్యేది ప్రత్యక్షంగా పరోక్షంగా మోడీ సహకరించారని తేలి పోతున్నదన్నారు. దేశంలో 50కోట్ల నుండి వందల కోట్లు అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు, జైలుకు పంపుతున్నా మోడీ అదానీ విషయంలో ఆ వైఖరి అవలంబించడం లేదని ఆరోపించారు. వివిధ రాష్ట్రాల్లో అదానీ ఆయా ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు చేతులు తడిపారని, ఏపీలో రూ.4,500 కొట్లు, తెలంగాణలో 100 కోట్లు నికరంగా అందాయన్నారు. పార్లమేంటులో చర్చ జరగాలని ఆయన కోరారు. మోడీ డివాళాకోరు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. ప్రజా ప్రయోజనాలను కాలరాస్తున్నారని బడా పెట్టుబడిదారులకు వంత పాడుతున్నారని ఆరోపించారు.